కథ

# తెలీని విలువలు

ఇరవైయ్యేళ్ళ క్రితం మగపిల్లవా  పుట్టగానే 'వీణ్ణి అమెరికా పంపించి చదివించాలి' అని అనుకున్నారు  కుందరావుగారు. పిల్లవాణ్ణి చద్దన్నం చదువులు చదివించగూడదనీ, అ  గా వెధవల్తో తిరగనీయకూడదని కూడా అనుకున్నారు రావుగారు.

ముకుందరాగారు అనుకొన్నదానికి తిరు  టూ ఉండదు. ఆయనకు లంకంత బంగళా ఉంది. ్రమ రంత కారుంది. బ్రహ్మాండమైన బిజినెస్సుంది.  ితో సైగచేస్తే, చేతుల్తో చేసి పెట్టడానికి ఆయన న  ్లకు కావాల్సినంత పేదరికం కూడా ఉంది. ఆయనకు  వన్నీ ఇలా చెప్పుకుపోతే ఓ పెద్దలిస్టు తయారవుతుంది  ెనక నించీ చెప్పుకొస్తే, ఆయనకీ జీవితంలో లేనివి  హు కొద్ది, అవైనా ప్రత్యక్షంగా కాక, పరోక్షంగా మాత్ర  తెలుస్తుంటాయి.

''ఏవిటో వెధవ వ్యాపారం. కంటినిండా కు  కూ, కడుపునిండా కూడూ లేకుండా పోతున్నాయి'' అని విసుక్కుంటారాయన ఇతర్ల ముందు.

''మా దొరకి కోపమొస్తే అద్దుండదు'' అంటాడు వంటమనిషి ముత్యాలయ్య. (అచ్చ తెలుగులో)

''జాలి అన్నది లేనే లేదు పాపిష్టివాడికి.  ున్నటేడు ఫ్యాక్టరీలో పన్జేస్తూ చెయ్యి తెగ్గోసుకు  ాడికి ఇంతవరకూ కాంపెన్సేషన్ ఇయ్యనే లేదు'' అ  ారు ఫ్యాక్టరీ వర్కర్లు.

ఎవరేమనుకున్నా, ముకుందరావుగార్కి  ుఖం, శాంతి లేవు అన్నమాట నిజం. కాని వాటికోసం  యనెప్పుడూ ప్రయత్నించలేదు. జీవితంలో అవ్వా,  ువ్వా, రెండూ కావాలంటే దొరకటం కష్టమని తెల్సుకొ  ్వాడాయన.

జాలిని తండ్రి అస్థికలతోబాటు గంగల  విడిచి వచ్చిన జ్ఞాని. డబ్బుతోనే ఆయన చెలిమీ, చె  ాటం కూడా.

సిల్కు జుబ్బాలోని రూపాయి కాసు విలువ  ాలరు చేస్తుందనీ, అదే రూపాయి కాసు చిరిగిన పైజ  లోకెళ్తే చిల్లిగవ్వ కూడా చెయ్యలేదనేది ఆయన  యరీ. లౌక్యం తెలిసిన వ్యక్తి అంటారు ఆయన్తో బాగా  లిసిపోయిన వాళ్ళు. దాన్నే తిరగేసి 'డబ్బు మీద  ్రనంత యావ' అంటారు గిట్టని వాళ్ళు.

బిడ్డకు ముద్దుగా 'అనిల్' అని పేరు  ్టారు. మూడేళ్ళ అనిల్ 'అమ్మ' అంటూంటే ముక  దరావుగార్కి, ఒంటిమీద జెర్రులు పాకుతోన్నట్లని  ించింది. పుట్టిన ప్రతిబిడ్డా, మొదటిమాటగా 'అ  అని అంటుంది మూగయితే తప్ప. కానీ, ఎ  ్లరీగా తయారు అవాలనుకొన్న తన బిడ్డ ఇంత ఇ  రబుల్ మెజారిటీలో ఒకడుగా అయినందుకు ఆయన  ునస్సు బాధపడింది.

అనిల్ని దగ్గరకు తీసుకొని చిలక  ుకులు నేర్పారు. భార్యను 'మమ్మీ' అని పిలిపించి మురిసిపోయారు. తనను 'డాడీ' అనిపించుకొని గోదావరిలా పొంగిపోయారాయన.

కిండర్ గార్డెన్లో చేరిన అనిల్ వడగాల్పులు వీస్తున్న మిట్టమధ్యాహ్నపు వేళల్లో ''డాడీ సీ హౌ నైస్ ది బ్రీజ్ ఈజ్'' అన్నప్పుడు, అరవై లక్షల్తో చేసిన వ్యాపారం టేక్ ఆఫ్ పొజిషన్లోకొచ్చేసినట్లు ఆనందపడిపోయారు ముకుందరావుగారు.

పదకొండేళ్ళ అనిల్ కాన్వెంట్లో చేరి లిటిల్ జంటిల్మన్ అయిపోయాడు. ఆ వయసులోనే అగాధా క్రిష్టినలా అవుపోసన పట్టేశాడు.

– ఈవ్ టీజింగ్ నేర్పరితనంగా నేర్చుకొన్నాడు.

– ఇంగ్లీషు భాషలో, ఇంగ్లీషువాడు మాట్లాడినట్లే మాట్లాడాడు.

– ఇండియాను గురించి అతనికేవీ తెలీకపోయినా, అమెరికా గురించి చక్కగా తెలుసు.

> తను పని చెయ్యబోయే లాబరేటరీని చూసిన అనిల్, ఇంత సంపద ఉండి కూడా అమెరికాలో సెటిల్ కానందుకు తన తల్లిదండ్రుల్నీ, ఇండియాలో తనను పుట్టించిన భగవంతుణ్ణి కలిపి తిట్టుకున్నాడు.

భగవంతుడు తనకిష్టంలేని వాళ్ళనందర్నీ ఇండియాలో పుట్టించేడనీ, తన బంధువర్గంలోని వాళ్ళనందర్నీ అమెరికాకు కేటాయించాడనీ, అతని థియరీ.

ముకుందరావుగారు ఎవరితోనయినా, తెలుగులో మాట్లాడుతూంటే, కుర్రాడికేవీ అర్థంగాక ''డాడీ, వాటీస్ దిస్ కిచిడీ లాంగ్వేజ్'' అన్నప్పుడు ఆయన మనసు గాయపడలేదు.

రావుగారు నిర్మించిన ఆశాసౌధాన్ని కూలదొయ్యడానికి అనిల్ ఎప్పుడూ ప్రయత్నించలేదు. తన ఏర్కండీషన్ గదిలో కూర్చొని ఒక్క పెట్టున పాఠాలు చదివాడు. చదివీ చదివీ అలిసిపోయినప్పుడు మాత్రం గది కిటికీలో నుంచి క్రింద రోడ్డు మీద చెమటోడుస్తూ బండ్లు లాగుతోన్న మనుష్యుల్ని చాలా క్యూరియస్గా చూసేవాడు, మైక్రోస్కోపులో పురుగుల్ని పరీక్షించే శాస్త్రజ్ఞుడిలా.

ఇంటర్లో ఫస్ట్క్లాస్ రాకుంటే 'యూ ఉడ్ బి ఏ బెగ్గర్ ఆన్ ది స్ట్రీట్' అన్నారు ముకుందరావుగారు కొడుకుతో. రంచన్గా ఫస్ట్క్లాసులో వచ్చాడు అనిల్.

అనుకోకుండా బియస్సీలో పేపర్లన్నీ ఎదురు తిరిగాయి. సెకండ్ క్లాస్ రావడం కూడా అనుమానమే డాడీ అన్నాడు.

డొంక అడ్డంగా ఉన్నప్పుడు సదుపాయంగా వెనక నించీ నరుక్కురావటం ముకుందరావుగారికి మంచినీళ్ళ ప్రాయం.

బ్లాంక్ చెక్కొకటి ఎగ్జామినర్ జేబులోకెళ్ళి కూర్చుంది.

అనిల్ నంబర్ ఫస్ట్క్లాస్ లిస్టులోకి తేసుకొచ్చింది.

కుర్రాణ్ణి ఇండియాలోనే చదివించడవా, లేక అమెరికా పంపించి ఎమ్మెస్ చేయించడవా అన్న మీమాంసలో పడిపోయారు ముకుందరావుగారు కొన్నిరోజులు. కన్నబిడ్డ ఒక్కణ్ణీ అంతదూరం పంపడమెందుకని అడ్డుబెట్టింది తల్లి.

చివరకు అనిల్ని అమెరికా పంపడానికి నిశ్చయించేశారు రావుగారు.

బిజినెస్ లాబీస్లో తనకున్న పలుకుబడి ఉపయోగించి, సీటు, పాస్పోర్ట్ వగైరాలన్నీ సంపాయించారు.

పధ్నాలుగేళ్ళ అరణ్యవాసం తర్వాత అయోధ్యకెళ్తున్న రామలక్ష్మణుల మనసులా చాలా ఉల్లాసంగా ఉంది అనిల్కి అమెరికా వెళ్ళడం.

అసలు వారం రోజులుగా అనిల్ ఇంటి పట్టున లేనే లేడు. ఏ పూట కూడా ఇంట్లో భోజనం చేయలేదు.

ఆరోమా మాటల్లో అందం, 'త్రీచీర్స్' డీమ్ లైట్ల జలతార్లలో సోహినీ మెహతా వెచ్చని స్పర్శ, మిస్.డే నించి తన గుండెను వెచ్చగా తాకిన ఊపిరి, ఇవన్నీ అతనికి ఏర్పోర్ట్ వరకే గుర్తున్నాయి.


ప్లేన్ జోరుగా పైకెగిరింది. అంతకంటే వేగంగా అనిల్ హృదయం దూసుకుపోతోంది అమెరికా వైపు.

అమెరికాలో రాయంచలా దిగిన ప్లేన్ నుండి అందరూ త్వర త్వరగా దిగి వెళ్ళిపోతున్నారు. దూరంగా ఒకతని చేతిలో కన్పించింది ప్లెకార్డ్. 'వెల్కంటు మిస్టర్ అనిల్' అని.

''అయామ్ అనిల్ ఫ్రమ్ ఇండియా'' అచ్చు అమెరికన్లానే అన్నాడు అనిల్.

''అయామ్ స్టూవర్ట్. వెల్కంటు యూ. షల్ ఉయ్ మేక్ ఏ మూవ్''

స్వర్గంలో అడుగుపెట్టినవాడు రంభను చూసినట్లు, చుట్టూ ఉన్న వాతావరణాన్ని చూస్తూ ఉండిపోయాడు అనిల్.



కారు దూసుకుపోతోంది రోడ్డు మీద. ఇటూ, అటూ రోడ్డుకిరువైపులా స్కై స్క్రేపర్స్.

కారు ఓ పెద్ద బంగళా ముందు ఆగింది. అని... తన ఫ్లాట్ చూపించి, ఏది ఎక్కడ దొరుకుతుందో బో...రచి-

''ఓ.కె. బై, నేను సాయంత్రం వచ్చి మిమ్మల్ని పి... చేసుకుంటాను. డిపార్టుమెంట్లో మీకీరోజు వెల్కం పా... ఉంది. సాయంత్రం ఆరింటికి. తయారు... ఉండండి.'' అంటూ వెళ్ళిపోయాడు స్టూవర్ట్.

★★★

తను పని చెయ్యబోయే లాబరేటరీని చూసి... అనిల్, ఇంత సంపద ఉండి కూడా అమెరికాలో సెటి...కానందుకు తన తల్లిదండ్రుల్నీ, ఇండియాలో తన... పుట్టించిన భగవంతుడ్నీ కలిపి తిట్టుకున్నాడు.

గెట్టుగెదర్ చాలా సింపుల్గా అయిపోయింది. వె...కమ్ స్పీచ్ చదివాడు స్టూవర్ట్.

అనిల్ని ఏదయినా మాట్లాడమన్నారు. ''దేని గురించి మాట్లాడను?'' అని అడిగాడు స్టూవర్ట్ని.

''ఇండియన్ కల్చర్, ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్, ఇండియన్ వే ఆఫ్ లివింగ్, హిందూ ఫిలాసఫీ, ఎనీ టాపిక్ యూ లైక్'' అని జవాబు.

టాపిక్స్ ఎక్కడంతోటే అనిల్కి ఒక్కసారి చెమటలు పోశాయి. ఏ టాపిక్ మీద మాట్లాడదామా అని ఆలోచిస్తున్నాడు. ఏదీ బుర్రకు తట్టడం లేదు.

'ది అమెరికన్ వే ఆఫ్ లివింగ్' మీద డిబేట్లో మాట్లాడితే ఫస్ట్ ప్రయిజొచ్చింది.

గార్డెన్లో కూర్చుని జాజ్ సంగీతం మీద తనేదో చెబితే-

''అనిల్! నీకివన్నీ ఎలా తెలుసు. ఎక్కడ చదివేవు?'' అని తెగ మురిసిపోయింది తన కొలీగ్ మిస్ ఉమామాధుర్.

''ఇండియన్ కల్చరట. మనక్కూడా ఓ కల్చరా? వట్టి ఫకీర్ జాతి'' అంటూ ఎన్నోసార్లు విట్ వేసి, నవ్వించేవాడు. శాస్త్రీయ సంగీతమా? అసలే తెలీదు.

తనకు తెలిసిన ఇతర విషయాల విలువ ఏవిటి ఈ దేశంలో? తనకు తెలీని, ఇష్టంలేక త్రోసిరాజన్న తన స్వదేశపు విషయాలకు ఇంత విలువ ఏమిటి ఇక్కడ?- స్వర్గంలో ఉంటూ నరకాన్ని గూర్చి తెల్సుకోవాలన్న తృష్ణ వీళ్ళకెందుకు? అద్దాల మేడలో కూర్చుని అన్ని సౌఖ్యాలూ అనుభవిస్తున్న ఈ అదృష్టవంతులకు ఇండియాలోని కీటకాల బతుకులెలా తగలడితే ఏవిటి? తన దేశంలోని సంగీతం, సంస్కృతి, సాహిత్యం ఇంత ఉత్కృష్టమైనవా? అన్న ప్రశ్నలన్నీ మెదడులో ఒక్కసారి మొలకెత్తి, ముసురుపట్టి, ఉక్కిరిబిక్కిరయిపోయాడు.

తననే చూస్తున్న కొలీగ్స్ని చూడగానే చప్పున కర్తవ్యం గుర్తుకొచ్చింది.

''ఫ్రెండ్స్, మీరడిగిన ఏ విషయం గురించి మాట్లాడాలన్నా చాలా లిటరేచరు రిఫరు చేయాలి. ప్రస్తుతం అతి కష్టతరమైనపని. పైగా ప్రయాణపు బడలిక నించీ నేనింకా కోలుకోలేదు. క్షమించాలి.''

అని పొడిగా చెప్పి కూర్చుండిపోయాడు.

పార్టీలో నిల్చొనున్న అతనికి విన్పించింది సన్నగా... ''దిస్ బెగర్ డజ్ నాట్ నో ఎనీథింగ్ అబౌట్ హిజ్ ఓన్ కంట్రీ'' అని స్టూవర్ట్ ఎవరితోనో అనటం.

పార్టీ అయిపోగానే, తన ఫ్లాట్కి స్టూవర్ట్ కారులో తిరిగి వస్తున్న అనిల్కి గుండెలో ఏదో గుచ్చుకొని కలుక్కుమంది.

తను ఇన్నేళ్ళుగా కష్టపడి నేర్చుకున్న వాటి విలువలు ఇక్కడ మంచినీళ్ళ ప్రాయమని తెలిసికొని, ఎంతో పదిలంగా నిర్మించుకొన్న గాలిమేడ ముక్కలు ముక్కలుగా పగిలినట్లు ఫీలయి, తన బంగారు కలలిలా ఈరోజు కరిగిపోయినందుకు మొదటిసారిగా బతుకులో- అతని కళ్ళలో నీళ్ళు తిరిగాయి, పాపం!

★

**బద్దిగం పాండురంగారెడ్డి**